
# విజయం
అక్షర సమరానికి నాంది..

పేజీలు : 08

ఖమ్మం
భద్రాద్రి
కొత్తగూడెం

శనివారం /జులై 08 / 2023

https://vijayamdaily.com



# కురిసిన చిరుజల్లు
# మురిసిన రైతన్న

## విత్తనాలు పెడుతూ బిజీబిజీగా రైతులు

### చిరుజల్లులకు విత్తనాలు విత్తోద్దని చెబుతున్న వ్యవసాయశాఖాధికారులు





(కూసుమంచి-విజయం న్యూస్)

ఈ ఏడాది వానాకాలం వచ్చేసింది.. వ్యవసాయ సీజన్ ప్రారంభమైంది.. వర్షాలు కురుస్తాయని జనం ఆశపడ్డారు..పొడమితల్లి గర్భంలో విత్తనాలను విత్తేందుకు సిద్దమైయ్యారు.. కానీ జూన్ నెల ముగిసిన, ఆరుద్ర కార్తె దాటిపోయిన.. తొలకరి వర్షం కురవలేదు.. నెల రోజులుగా కర్షకులు వర్షం కోసం ఎదురు చూస్తున్నారు.. ఆకాశం వైపు చూస్తూ మమ్ము కరుణించవమ్మ ఓవానమ్మ అంటూ వేడుకుంటున్నారు. అయినప్పటికి వర్షాలు కురవకపోవడంతో ఇక వర్షాలు రావు అని అందరు అనుకున్నారు. ఈ సమయంలో ఒక్కసారిగా వరుణదేవుడు కరుణించాడేమో ఏమో కానీ..

వివరాలు 04లో..

# నడుస్తూ.. నవ్విస్తూ.. నడిపిస్తూ..

వివరాలు 03లో..



- నగరంలోని పలు డివిజన్లో ‘వాడ వాడకు పువ్వాడ..’
- రూ.12 కోట్లతో వీడీఎఫ్ టెక్నాలజీ తో సీసీ రోడ్లు మంజూరు.
- రూ 20 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్డు ప్రారంభం.
- 29,30 వ డివిజన్లలో ఇంటింటికి తిరిగి సమస్యలు తెలుసుకున్న మంత్రి పువ్వాడ అజయ్ కుమార్

## ఖమ్మం నగరంలో యువకుడి
# హత్య!!

వివరాలు 02లో..

(ఖమ్మం ప్రతినిధి-విజయం న్యూస్)

ఖమ్మం నగరంలో హత్య జరిగింది..ఈ సంఘటన ఖమ్మం జిల్లాలో సంచలనంగా మారింది. యువకుల మధ్య చిన్న గొడవ కాస్త ఘర్షణకు దారి తీయగా, అడ్డుపడిన యువకుడిపై కొందరు యువకులు కత్తులతో దాడి చేశారు.. ఫలితంగా బీజేపీ పార్టీకి చెందిన త్రీటౌన్ ఏరియా యువమోర్చ అధ్యక్షుడు పవన్ సాయి అక్కడిక్కడే మృతి చెందగా, మరోక యువకుడికి తీవ్రగాయాలైయ్యాయి.

- అర్ధరాత్రి మద్యం మత్తులో ఇద్దరు యువకులు కత్తులతో విరంగం..
- అడ్డుకునే ప్రయత్నం చేసినందుకు దాడికి పాల్పడిన యువకులు
- పవన్ సాయి అనే యువకుడు అక్కడిక్కడే మృతి
- మరోకరికి గాయాలు.. ఆసుపత్రికి తరలింపు
- నగరంలో ఉద్రిక్త పరిస్థితి.. అలార్ట్ అయిన పోలీసులు
- హత్యను తీవ్రంగా ఖండించిన బీజేపీ జిల్లా నాయకత్వం

# ఖమ్మం నగరంలో యువకుడి హత్య

**మొదటి పేజీ తరువాయి..**

ఆయన్ను స్థానికులు 108వాహనంలో ఖమ్మం ప్రభుత్వాసుపత్రికి తరలించగా, పరిస్థితి విషమిస్తుండటంతో ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. దీంతో త్రీటౌన్ ప్రాంతంలో ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్నాయి. సంఘటన తెలుసుకున్న పోలీసులు అప్రమత్తమై పోలీస్ పికెటింగ్ నిర్వహించారు. సంఘటన వివరాలను తెలుసుకునేందుకు ప్రయత్నం చేశారు. మృతదేహాన్ని తక్షణమే శవపరీక్ష నిమిత్తం ఖమ్మం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం ఖమ్మం త్రీటౌన్ ప్రాంతానికి, పంపింగ్ వేల్ రోడ్డు ప్రాంతంలో ఉండే కొప్పుల పవన్ సాయి రాత్రి సమయంలో అటుగా వస్తుండగా, అదే ప్రాంతానికి చెందిన అశోక్,.అఖిల్..అనే యువకులు టూ వీలర్ పై స్పీడ్‌గా వస్తూ పెద్దగా హారన్ సౌండ్ చేసుకొంటూ వెళ్తున్నారు. ఈ నేపథ్యంలో పవన్ సాయి ఆ యువకులను ఎందుకంత స్పీడ్‌కి వెళ్తున్నారని మందలించే ప్రయత్నం చేశాడు. చిన్నగా వెళ్లమని చెప్పిన పవన్ సాయి పైకి దూసుకుని వచ్చిన ఆ ఇద్దరు యువకులు బూతులు తిడుతూ ఏం చేస్తవురా అంటూ బెదిరింపులకు దిగారు. వాగ్వాదం కాస్త పెద్దదైంది. గంజాయికి అలవాటు పడి అశోక్, అఖిల్ ఈ యువకులు ఆ మైకంలో సాయి అనే యువకుడిపై దాడి చేశారు. ఈ నేపథ్యంలో ఇరువురిని విడదీసే సమయంలో ఆ ఇద్దరు యువకులు పవన్ సాయిపై ఒక్కసారిగా కత్తులతో దాడి చేశారని స్థానికులు పేర్కొంటున్నారు. కాగా సాయికి కత్తిపోట్లు పడటంతో తీవ్ర అస్వస్థతకు గురై అక్కడే కుప్పకూలి పడిపోయాడు. అయినప్పటికి ఆ ఇద్దరి యువకులు అక్కడ నుంచి వెళ్లకుండా గొడవ చేసే ప్రయత్నం చేయడంతో కిందపడిపోయిన సాయి



కదిలికలు లేకపోగా, అటుగా వెళ్తున్న కొందరు యువకులు అక్కడికి వచ్చి సాయిని చూశారు. అక్కడిక్కడే చనిపోయాడని అనడంతో అఖిల్, అశోక్ అక్కడ నుంచి పరారైయ్యారు. వెంటనే స్థానికులు ఆ యువకుడ్ని ఆసుపత్రికి తీసుకెళ్లే ప్రయత్నం చేసిన అప్పటికే చనిపోయాడు. కాగా మరోక యువకుడు తీవ్రంగా గాయపడగా ఆయన్ను ఖమ్మం ప్రభుత్వాసుపత్రికి 108 వాహనం ద్వారా తరలించారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా ఆ యువకుడి పరిస్థితి విషమించడంతో వైద్యులు ప్రైవేట్ ఆసుపత్రికి పంపించారు. దీంతో ప్రైవేట్ ఆసుపత్రి వైద్యులు వైద్యపరీక్షలు చేస్తున్నారు. 48 గంటలు గడిస్తే గాని సాయి పరిస్థితిపై క్లారిటీ వచ్చే అవకాశం ఉంటుందనే విషయాన్ని డాక్టర్స్ తెలిపారని బందువులు చెబుతున్నారు.

**ప్రభుత్వాసుపత్రిలో మిన్నంటిన రోదనలు**

పవన్ సాయి చనిపోయాడనే విషయం కుటుంబ సభ్యులు ఖమ్మం ప్రభుత్వాసుపత్రికి చేరుకోగా వారి రోదనలు మిన్నంటాయి. తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు, సోదరులు



రోదనలతో మార్చురి అవరణం విషాదంలో మునిగిపోయింది. మార్చురి వద్దకు భారీగా యువకులు చేరుకున్నారు. ఆందోళన చేయాలని అనుకున్నారు. అయితే అప్పటికే సమాచారం అందుకున్న పోలీసులు మార్చురి వద్ద బందోబస్తు నిర్వహించారు. పోలీసులు పవన్ సాయి కుటుంబ సభ్యులతో మాట్లాడారు. కచ్చితంగా న్యాయం చేస్తామని హామినిచ్చారు. ఈ ఘటన సంబంధించి పోలీసులు కేసు నమోదు చేసి అన్ని విధాలుగా దర్యాప్తు చేస్తున్నారు.. రాజకీయపరంగా ఏమైన గొడవలు ఉన్నాయా లేదా మరే ఇతరత్ర విషయాలపై, పాత కక్షలపై అనేక కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు... అయితే నిందితుల మాత్రం ఘటన జరిగిన తరువాత పోలీస్ స్టేషన్ కి వెళ్లి హత్య చేసినట్లు ఒప్పుకొని లొంగిపోయిన తెలుస్తోంది.

**హత్యను ఖండించిన బీజేపీ నాయకులు**

మృతుడు..ఖమ్మం త్రిటౌన్ ఏరియా బిజెపి అధ్యక్షుడు..కావడం తో.. బిజెపి పార్టీ అధ్యక్షులు గల్లా సత్యనారాయణ, కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కొండపల్లి శ్రీధర్ రెడ్డి, బీజేపీ ప్రధానకార్యదర్శులు నున్న రవి, శ్యామ్ రాథోడ్, బీజేపీ ముఖ్యనాయకులు కోటేశ్వరరావు, రవిరాథోడ్ తదితరులు పెద్ద సంఖ్యలో ప్రభుత్వ హాస్పటల్ కి చేరుకున్నారు. కుటుంబ సభ్యులతో మాట్లాడారు. సంఘటనకు సంబంధించిన వివరాలు తెలుసుకొన్నారు. పవన్ సాయి చాలా మంచి యువకుడని, ఆయన బీజేపీ పార్టీ కోసం, సిద్ధాంతాల కోసం, ప్రజాస్వామ్యం కోసం పనిచేసే మంచి నాయకుడని అన్నారు.ఆయన పనివిధానం నచ్చి పార్టీ ఖమ్మం నగరం త్రీటౌన్ ఏరియాకు యువమోర్చా అధ్యక్షుడిగా నియమించడం జరిగిందన్నారు. అలాంటి మంచి యువకుడ్ని గంజాయి బ్యాచ్ అత్యంత దారుణంగా హత్య చేయడం దుర్మార్గమని, హంతకులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. గంజాయిని పూర్తిగా క్లోజ్ చేశామని గొప్పలు చెప్పుకుంటున్న ప్రభుత్వం, పోలీసుల అధికారులకు ఈ గంజాయి బ్యాచ్ పెద్ద సవాల్ అని అన్నారు. ఖమ్మం నడిబొడ్డున విచ్చలవిడిగా గంజాయి దొరకుతుండటం బాధాకరమని, మంచి భవిష్యత్ ఉన్న యువకులు గంజాయి భారీన పడి జీవితాలను నాశనం చేసుకుంటున్నారని అన్నారు. ఈ సంఘటన చాలా బాధాకరమని, పోలీసులు తగు చర్యలు తీసుకోవాలని, బాధిత కుటుంబానికి రూ. 50లక్షల ఎక్స్ గ్రేషియాను చెల్లించి పవన్ సాయి కుటుంబాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేశారు.




**పవన్ సాయి కుటుంబ సభ్యులతో పోన్లో మాట్లాడిన కిషన్ రెడ్డి**

ఖమ్మం నగరంలో బీజేపీ నగర త్రీటౌన్ కమిటీ అధ్యక్షుడు పవన్ సాయి హత్య సమాచారం అందుకున్న బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్రమంత్రి కిషన్ రెడ్డి తక్షణమే జిల్లా అధ్యక్షుడు గల్లాసత్యనారాయణకు పోన్ చేసి వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం పవన్ సాయి కుటుంబ సభ్యులతో పోన్లో మాట్లాడారు. మృతుని తల్లీ తో మాట్లాడి పార్టీ అన్ని విధాలుగా కుటుంబానికి అండగా ఉంటుదని భరోసా ఇచ్చారు. బీజేపీ యువనాయకుడ్ని దుర్మార్గులు హత్య చేయడం బాధాకరమని, ఇలాంటి హత్యలను బీఆర్ఎస్ పార్టీ ప్రోత్సహిస్తుండటం వల్లనే రాష్ట్రంలో ఇలాంటివి జరుగుతున్నాయని అన్నారు. గంజాయిని పూర్తిగా నిషేదించినప్పటికి ఖమ్మం నగరంలోనే గంజాయి ఎలా దొరకుతుందని, అలాగే అర్ధరాత్రి వరకు యువకులు రోడ్లపై తిరుగుతుంటే పోలీసులు ఏం చేస్తున్నట్లని కిషన్ రెడ్డి ప్రశ్నించారు. మొత్తానికి ఈ సంఘటన ఖమ్మం నగరంలో సంచలనంగా మారింది.

# భూ క్రమబద్ధీకరణ ప్రక్రియ వేగవంతం చేయండి

**రెవెన్యూశాఖ ప్రిన్సిపల్ కార్యదర్శి నవీన్ మిట్టల్**

ఖమ్మం, జూలై 7(విజయంన్యూస్):




జిల్లాల్లో భూ క్రమబద్ధీకరణ ప్రక్రియ వేగవంతంగా పూర్తి చేయాలని రెవిన్యూ శాఖ ప్రిన్సిపల్ కార్యదర్శి నవీన్ మిట్టల్ అన్నారు. శుక్రవారం హైదరాబాద్ నుండి జిల్లా కలెక్టర్ లు, రెవెన్యూ అధికారులు, తహసిల్దార్ లతో వీడియో సమావేశం నిర్వహించి జీఓ 58, 59, 76, 118 క్రింద భూ క్రమబద్ధీకరణ, ధరణి పెండింగ్ దరఖాస్తులు, ధరణి లో నూతన ఆప్షన్ పై ప్రిన్సిపల్ కార్యదర్శి సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జీఓ 59 క్రింద గతంలో వచ్చిన దరఖాస్తుల్లో 10 లక్షల కంటే అధికంగా చెల్లించాల్సిన 1459 దరఖాస్తుదారులు ఇప్పటి వరకు చెల్లింపులు ప్రారంభించలేదని, వెంటనే వారికి నోటీసులు జారీ చేసి చెల్లింపు చేయని పక్షంలో భవన నిర్మాణాల కూల్చివేతలు ప్రారంభించాలని ఆయన సూచించారు. జీఓ 59 క్రింద లక్ష లోపు చెల్లించాల్సిన 3689 దరఖాస్తుదారులకు సైతం నోటీసు అందించి త్వరితగతిన చెల్లింపు చేసేలా అవగాహన కల్పించాలని ఆయన తెలిపారు. ప్రభుత్వం చాలా తక్కువ ధరకు భూ క్రమబద్ధీకరణ చేస్తున్నప్పటికీ అలసత్వం వహించడం సరికాదని, లబ్దిదారులు ముందుకు వచ్చి చెల్లింపులు ప్రారంభించాలని ఆయన పేర్కొన్నారు.

జీఓ 58 క్రింద గతంలో 20 వేల 668 మంది లబ్ధిదారులకు పట్టాలను ఉచితంగా పంపిణీ చేసేందుకు సిద్ధం చేశామని, వాటిలో 561 పట్టాల పంపిణీ ఇంకా పెండింగ్ ఉందని దీనిని రెండు రోజుల్లో పూర్తి చేయాలని ఆయన సంబంధిత కలెక్టర్ లకు సూచించారు. భూముల క్రమబద్ధీకరణ కటాఫ్ తేదీని 2 జూన్ 2020కు పొడిగిస్తూ జీఓ 58, 59 ,76 కింద ప్రభుత్వం మరో మారు దరఖాస్తులను స్వీకరించిందని, జీఓ 58 కింద 1,20,357 జీఓ 59 కింద 57,661, జీఓ 76 కింద 11, 810 దరఖాస్తులు వచ్చాయని, వీటిని క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టేందుకు బృందాలను ఏర్పాటు చేసి నెలరోజుల వ్యవధిలో క్షేత్రస్థాయి విచారణ ద్వారా అర్హులను ఎంపిక చేయాలని ఆయన సూచించారు. జీఓ 118 కింద పెండింగ్ ఉన్న దరఖాస్తులు 15 రోజుల పూర్తి చేయాలని అన్నారు. ధరణి కింద పెండింగ్ ఉన్న దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని కలెక్టర్ లకు ఆయన సూచించారు.

భూ సమస్యల పరిష్కారం కోసం దరణిలో కొత్తగా ఐదు మాడ్యూల్స్ అందుబాటులోకి తెచ్చామని, ధరణి సేవలను విస్తృతం చేయడంతో పాటు చిన్న, చిన్న లోపాలను సవరించడం జరుగుతుందని తెలిపారు. ఆర్.ఎస్.ఆర్. ప్యూరిఫికేషన్ కోసం ముందస్తుగా 5 ఎకరాల పై ఉన్న 12,546 కేసులను మండలాల వారిగా గుర్తించి సమస్య పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. మిస్సింగ్ సర్వే నెంబర్లు, విస్తీర్ణ సవరణ దరఖాస్తులలో ఆర్.ఎస్.ఆర్ విస్తీర్ణం, ప్రస్తుతం ఉన్న సర్వే నెంబర్ లు పరిశీలించి పరిష్కరించాలని ఆయన తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న అదనపు కలెక్టర్లు స్నేహాలత మొగిలి, ఎన్. మధుసూదన్ లు మాట్లాడుతూ, జీవో 59 క్రింద డిమాండ్ చెల్లింపుకు నోటీసులు జారీ చేసినట్లు, వసూళ్లకు చర్యలు వేగవంతం చేశామన్నారు. ధరణి పెండింగ్ దరఖాస్తుల పరిష్కారం చేస్తున్నట్లు వారు తెలిపారు. ఈ సమావేశంలో శిక్షణా సహాయ కలెక్టర్ రాధిక గుప్తా, డిఆర్వో ఆర్. శిరీష, కల్లూరు ఆర్డీవో సిహెచ్. సూర్యనారాయణ, తహశీల్దార్లు శైలజ, శ్రీనివాసరావు, కలెక్టరేట్ ఏవో అరుణ, సూపరింటెండెంట్లు మదన్ గోపాల్, వెంకటేశ్వర్లు, రెవెన్యూ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# నడుస్తూ..నవ్విస్తూ..నడిపిస్తూ

(ఖమ్మం ప్రతినిధి-విజయం న్యూస్)

రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ఖమ్మం నగరంలోని పలు డివిజన్లలో పర్యటించారు. మంత్రి డివిజన్లలో నడుస్తూ, అధికారులను నడిపిస్తూ, అందరిని నవ్విస్తూ, సమసల్యను తెలుసుకుంటూ, వాటిని పరిష్కరించుకుంటూ అప్యాయతగా పలకరిస్తూ డివిజన్లలో పర్యటించారు. పారిశుధ్యం పనులను పరిశీలించిన మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, ప్రజలను కలిసి సమస్యలను తెలుసుకున్నారు. శుక్రవారం వాడ వాడ పువ్వాడ కార్యక్రమంలో భాగంగా ఖమ్మం నగరంలోని 29, 30వ డివిజన్‌లలో రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ పర్యటించారు. తొలుత ప్రొఫెసర్ జయశంకర్ పార్క్‌లోకి వెళ్ళి అక్కడ సౌకర్యాలను పరిశీలించారు. పార్క్ లో ఉన్న చేస్ బోర్డ్, ఓపెన్ జిమ్, వాకింగ్ ట్రాక్ ను పరిశీలించి వాకర్స్‌తో మాట్లాడారు. ఈ సందర్భంగా మంత్రి డివిజన్ లోని ఇంటింటికి నేరుగా వెళ్లి ప్రజలను నేరుగా కలుసుకుని వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మిషన్ భగీరథ ద్వారా వస్తున్న త్రగునీటిని పరిశీలించారు. నీరు పుష్కలంగా వస్తున్నాయని ఆయా గృహం లోని మహిళ చెప్పడంతో మంత్రి పువ్వాడ సంతృప్తి



వ్యక్తం చేశారు. డివిజన్‌లో విద్యుత్, త్రాగునీరు, పారిశుధ్యం, వృద్ధుల పెన్షన్లు, డ్రైయిన్లు తదితర సమస్యలపై ఆరా తీశారు. అసంపూర్తిగా ఉన్న సైడ్ కాల్వల మరమ్మతులు చేపట్టాలని, అవసరం అయ్యే చోట సీసీ రోడ్స్, సైడు కాల్వలకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని మున్సిపల్ అధికారులను మంత్రి అదేశించారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు పూర్తి స్థాయిలో అందుతున్నాయా లేదా అని అవ్వలను ఆరా తీశారు. ప్రతి నెల ఆసరా పెన్షన్ అందుతున్నాయని అవ్వలు నవ్వుతూ బదులిచ్చారు. ఈ కార్యక్రమం ద్వారా స్వయంగా ప్రభుత్వ సంక్షేమ పథకాల వివరాలు తెలుసుకునే అవకాశం కలిగిందన్నారు. ఈ సందర్భంగా సుడా నిధులతో 30వ డివిజన్ లో రూ.20 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్డు ను మంత్రి పువ్వాడ ప్రారంభించారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ.. ఖమ్మం నగరం నేడు అద్భుతంగా ప్రజలకు అవసరమయ్యే అన్ని వసతులు కల్పించామని, ప్రతి గల్లిలోవీడీఎప్ టెక్నాలజీతో సీసీ రోడ్స్, సీసీ డ్రెయిన్లు వేశామని అన్నారు. ఇప్పటికే పర్యటించిన డివిజన్లలో అసంపూర్తిగా ఉన్న రోడ్లు, ఇరుకు రోడ్లను గుర్తించామని, ప్రజల అభ్యర్ధన మేరకు సుడా ఫండ్స్ ద్వారా రూ.12 కోట్లు కేటాయిస్తున్నట్లు చెప్పారు. ఆయా నిధులతో డివిజన్లలో వీడీఎఫ్ టెక్నాలజీ తో సీసీ రోడ్స్ నిర్మిస్తామన్నారు. ఇప్పటికే ఎస్డీఎఫ్ నిధులు రూ.50 కోట్లతో ప్రతి అన్ని డివిజన్లలో దాదాపు మూడు కిలమీటర్ల మేర సైడ్ డ్రెయిన్లు నిర్మిస్తున్నామని పేర్కొన్నారు. కేసీఆర్ పుణ్యమా అని ప్రతి ఇంటికి మిషన్ భగీరథ పథకం ద్వారా శుద్ధమైన త్రాగునీరు ప్రతిరోజూ వస్తున్నాయని ఒక మహిళ చెప్పడం చాలా సంతోషం కలిగించిందన్నారు. ప్రజల విజ్ఞప్తి మేరకు ప్రకాష్ నగర్ గోళ్ళపాడు ఛానల్ పై మరో పార్క్ ఎర్పాటు చేస్తున్నామని పేర్కొన్నారు. వర్షాకాలం వచ్చిన నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, దోమల వ్యాప్తి, రోగాలు ప్రబలకుండా ఉండేందుకు ఇంట్లో పాత కూలర్లు, ప్లాస్టిక్ వస్తువు, కుండీలు, తదితర పని చేయని వస్తువుల్లో నీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవలని సూచించారు. ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ అధ్వర్యంలో కాల్వలు, నీటి నిల్వ ఉండే



ప్రాంతాల్లో ఆయిల్ బాల్స్ పంపిణి చేశామని, ప్రజలు కూడా ఇంటి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి కోరారు. ఈ కార్యక్రమంలో మంత్రి వెంట నగర్ మేయర్ పునుకొల్లు నీరజ, సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్, కార్పొరేటర్లు యర్ర గోపి, ధనాల శ్రీకాంత్, దోన్వాన్ సరస్వతి రవి నాయక్, ముక్కాల కమల, గజ్జెల లక్ష్మీ వెంకన్న, మున్సిపల్ కమిషనర్ ఆదర్శ్ సురభి, అసిస్టెంట్ కమీషనర్ మల్లీశ్వరి, మునిసిపల్ ఇఇ క్రిష్ణ లాల్, పబ్లిక్ హెల్త్ ఇఇ రంజిత్, డిఈ లు నవ్య జ్యోతి, స్వరూప రాణి, తహశిల్దార్ శైలజ, నాయకులు పత్తిపాక రమేష్, మెంతుల శ్రీ శైలం, యర్ర అప్పారావు, పాలడుగు పాపారావు, ఈశ్వర, మల్లేశం, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# 18ఏళ్లు నిండిన వారందరికి డ్రైవింగ్ లైసెన్స్ అవసరం

## ఉచిత లైసెన్సు మేళా ను ప్రారంభించిన మంత్రి పువ్వాడ
## నేటి నుండి సెప్టెంబర్ 23 వరకు ఉచిత ధరకాస్తులు



(ఖమ్మంప్రతినిధి-విజయంన్యూస్)

సమాజంలో 18ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరు డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని, ప్రమాద రహిత సమాజం నిర్మించాలంటే డ్రైవింగ్ లైసెన్స్ తప్పునిసరి అనే ఉద్దేశంతో ఖమ్మం వీడీవోస్ కాలనీ క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఉచిత డ్రైవింగ్ లైసెన్స్ మేళాను రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ప్రారంభించారు. నేటి నుండి సెప్టెంబర్ 23వ తేదీ వరకు నిర్విరామంగా ఈ ప్రక్రియ కొనసాగుతుందని ఖమ్మం నియోజకవర్గ వారు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని మంత్రి పువ్వాడ కోరారు. మంత్రి హరీష్ రావు సూచనలతో ఈ ఉచిత డ్రైవింగ్ లైసెన్స్ పంపిణీ ప్రక్రియను ప్రారంభించడం జరిగిందన్నారు. 18సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి ఈ అవకాశం కల్పించాలని పువ్వాడ ఫౌండేషన్ ఆద్వర్యంలో ఉచిత డ్రైవింగ్ లైసెన్స్ మేళాకు అయ్యే ఖర్చు ను పువ్వాడ ఫౌండేషన్ భరిస్తుందని స్పష్టం చేశారు. లైసెన్స్ లేకుండా డ్రైవింగ్ చేయటం చట్టరీత్యా నేరమని, ఆ జాగ్రత్త వల్ల వాహనాలు నడిపి ప్రాణాల మీదకు తెచ్చుకోవద్దు అని సూచించారు. సరైన అవగాహన లేకుండా వాహనాలు నడిపితే మనతో పాటు ఎదుట వారి ప్రాణాలను కూడా ప్రమాదంలో పడేసిన వారం అవుతామని అన్నారు. నేటి యువత కు డ్రైవింగ్ లైసెన్స్ తప్పని సరి ఉండాల్సిన హక్కు అని, దాన్ని నిర్లక్ష్యం చేయొద్దని, మనం చేసే చిన్నపాటి తప్పిదం వల్ల ఎన్ని విలువైన ప్రాణాలు బలి అయిపోతాయాని వివరించారు. అందుకే యువతను దృష్టిలో పెట్టుకొని ఖమ్మం నియోజకవర్గంలో అందరికీ ఉచితంగా డ్రైవింగ్ లైసెన్స్ అందజేస్తున్నామన్నరు. లైసెన్స్ పొందటానికి అవసరమైన ఫీజు నేనే చెల్లిస్తా ఎవరూ ఒక్క రూపాయి చెల్లించాల్సిన పని లేదని, ఖమ్మం నియోజకవర్గంలో అందరికీ లైసెన్స్‌లు ఉచితంగా అందజేస్తామన్నరు. ముందు లెర్నింగ్ లైసెన్స్ ఆతరువాత పర్మినెంట్ లైసెన్స్ అందజేస్తారని, ఇక్కడ స్లాట్





బుక్ చేసుకున్న అనంతరం ఆర్టీఏ కార్యాలయంలో ఫోటో దిగి, సంతకం చేసి మళ్ళీ మన క్యాంపు కార్యాలయంలో ఆయా లెర్నింగ్ లైసెన్స్(ఎల్ఎల్ఆర్) పత్రం పొందాలని కోరారు. దీనితో పాటు ఇక్కడే ఎల్ఎల్ఆర్ పొందిన యువతకు ప్రత్యేక శిక్షణ తరగతులు కూడా నిర్వహిస్తామన్నారు. డ్రైవింగ్‌పై అవగాహన తో పాటు ట్రాఫిక్ సిగ్నల్స్‌పై యువతకు అవగాహన కల్పిస్తామని, ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ రూల్స్, డ్రైవింగ్ రూల్స్ తెలుసుకోవాల్సిన బాధ్యత మనకు ఉందన్నారు. నేను రవాణా శాఖ మంత్రి గా బాధ్యతలు చేపట్టిన అనంతరం మంత్రికి మాత్రమే ఉండే అధికారంతో ఫాన్సీ నంబర్ లు కేటాయించే విధంగా ఉండేదని, కానీ ప్రభుత్వంకు వచ్చే ఆదాయంను దృష్టిలో ఉంచుకుని ఫాన్సీ నంబర్‌ను బెడ్స్ ద్వారా నేరుగా ప్రజలకే అందిస్తున్నామని పేర్కొన్నారు. తద్వారా రవాణా శాఖకు గత ఏడాది కేవలం ఫ్యాన్సీ నంబర్ ద్వారా రవాణాశాఖ కు 74 కోట్ల ఆదాయం వచ్చిందని, అది ఈ ఏడాది వంద కోట్లు దాటుతుందని ధీమా వ్యక్తం చేశారు. నేను రవాణాశాఖ మంత్రి గా బాధ్యత లు చేపట్టిన తరువాత పారదర్శకంగా రవాణాశాఖ లో పనులు జరుగుతున్నాయని అన్ని సేవలు దాదాపుగా ఆన్లైన్ లోనే పోనే వెసులుబాటు కల్పించడం జరిగిందన్నారు. అనంతరం స్లాట్ బుక్ చేసుకున్న వారికి, ఎల్ఎల్ఆర్ పొందిన వారికి పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో మేయర్ పునుకొల్లు నీరజ, సుడా చైర్మన్ విజయ్ కుమార్, ఆర్టీవో కిషన్ రావు, జిల్లా ఆర్టీఏ మెంబర్ వల్లభనేని రామారావు, ఆర్జేసీ కృష్ణ, కార్పొరేటర్‌లు కర్నాటి కృష్ణ, మక్బూల్, మందడపు లక్ష్మి, పకాలపాటి విజయ, దండా జ్యోతి రెడ్డి, నాయకులు పగడాల నాగరాజు, తాజుద్దీన్, తోట వీరభద్రం, కొల్లు పద్మ తదితరులు ఉన్నారు.

# గ్రామపంచాయతీ కార్మికుల పట్ల స్పందన లేని ప్రభుత్వం..

**ప్రభుత్వం గ్రామపంచాయతీ కార్మికుల పట్ల బెదిరింపు ధోరణులు మానుకొని, వారి సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలి**

**గ్రామపంచాయతీ కార్మిక, ఉద్యోగ సంఘాల జేఏసీ రాష్ట్ర కన్వీనర్ ఆర్. మధుసూదన్ రెడ్డి**

**మణుగూరు జూలై 7 (విజయం న్యూస్)**

ప్రభుత్వం గ్రామపంచాయతీ కార్మికుల పట్ల బెదిరింపు ధోరణులు మానుకొని వారి సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలని గ్రామపంచాయతీ కార్మిక, ఉద్యోగ సంఘాల జేఏసీ రాష్ట్ర కన్వీనర్ ఆర్. మధుసూదన్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం మణుగూరు మండల కేంద్రంలో గ్రామ పంచాయతీ కార్మికుల దీక్ష శిబిరాన్ని సందర్శించి మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామపంచాయతీ కార్మికులు జీవో ప్రకారం వేతనాలు చెల్లించాలని, ఇతర చట్టబద్ధ హక్కులు, సౌకర్యాలు కల్పించాలని జేఏసీ ఆధ్వర్యంలో అనేక సార్లు వినతి పత్రాలు సమర్పించి, ఆందోళనలు నిర్వహించి గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లినప్పటికీ ప్రభుత్వం స్పందించకపోవడం వలన తప్పనిసరి పరిస్థితులలో గ్రామ పంచాయతీ కార్మికులు సమ్మెకు వెళ్లవలసిన పరిస్థితి ఏర్పడిందన్నారు. వారి సమస్యల పట్ల సానుకూలంగా స్పందించవలసిన ప్రభుత్వం పిచ్చుక మీద బ్రహ్మాస్త్రం ప్రయోగించిన చందంగా కలెక్టర్ల ద్వారా, డిపిఓల ద్వారా ఎంపీడీవోలపై, ఎంపిఓల పై, కార్యదర్శులపై ఒత్తిడి తీసుకువచ్చి గ్రామపంచాయతీ కార్మికులు సమ్మెకు వెళ్లకుండా చూడవలసిన బాధ్యత మీదే, వారు సమ్మెకు వెళితే వారి స్థానంలో తాత్కాలిక కార్మికులను నియమించండి అని, లేకపోతే మీపై శాఖా పరమైన చర్యలు తీసుకోబడతాయని బెదిరించి క్రింది స్థాయి అధికారుల ద్వారా గ్రామపంచాయతీ కార్మికుల సమ్మెను విచ్ఛిన్నం చేయడానికి పూనుకుంటున్నదని ఆరోపించారు. ఇది సరైనది కాదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం బెదిరింపు ధోరణులు మానుకొని, గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలపై చర్చించి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్నారు. గ్రామ పంచాయతీ కార్మికులు బెదిరింపులకు భయపడకుండా ఐక్యంగా సమ్మెలో పాల్గొని తమ సమస్యలను పరిష్కరించుకోవాలన్నారు. ఐక్యంగా ఉంటే విజయం సాధిస్తామన్నారు. విడిపోతే ఓడిపోతామన్నారు.





## సీసీ రోడ్డు మంజూరుకు వినతి

**ఏన్కూరు జూలై 7 (విజయం న్యూస్)**

తూతక్క లింగన్నపేట గ్రామానికి చెందిన మహిళలు తమ బజారుకు సీసీ రోడ్డు మంజూరు చేయాలని కోరుతూ శుక్రవారం ఎంపీడీవో అశోక్‌కు వినతి పత్రం అందజేశారు. టి.ఎల్ పేట బందారు నరసింహారావు బజార్ బురదమయంగా మారింది. వీధి దీపాలు, డ్రైనేజీ సౌకర్యం లేదు. ఈ విషయమే అనేకసార్లు ప్రజా ప్రతినిధులకు ఫిర్యాదు చేసిన ఫలితం లేకపోవడంతో ఆ బజారుకు చెందిన మహిళలు రోడ్డెక్కి, తమ గోడును వినిపించారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కొవ్వూరి నాగేశ్వరరావు, మహిళలు రజిని, చంద్రకళ, ధనమ్మ, సరస్వతి, రాజేశ్వరి, రాణి తదితరులు పాల్గొన్నారు.





## వైయస్ఆర్ జయంతి వేడుకలను జయప్రదం చేయండి

**బూర్గంపహాడ్, జూలై 07(విజయం న్యూస్)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపహాడ్ మండలం మహానేత దివంగత కాంగ్రెస్ పార్టీ ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రి డా: వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి సందర్భంగా ఈనెల 8న శనివారం మధ్యాహ్నం 12 గంటలకు బూర్గంపాడు మండలం, సారపాక సెంటర్లో నిర్వహించనున్న జయంతి వేడుకల్లో ఖమ్మం మాజీ పార్లమెంటు సభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొంటారు. కావున ఈ కార్యక్రమానికి ఐఎన్టియుసి ఈ - 232 మరియు మిత్రపక్ష యూనియన్ల నాయకులు, కార్యకర్తలు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, శ్రేయోభిలాషులు అధిక సంఖ్యలో హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని యూనియన్ అధ్యక్షులు గోనె రామా రావు, యూనియన్ ప్రధాన కార్యదర్శి యారం పిచ్చి రెడ్డి కోరడమైనది.

## గ్రామపంచాయతీ కార్మికుల సమ్మెకి సీపీఐ మద్దతు

**ఏన్కూరు జూలై 7 (విజయం న్యూస్)**

తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ గ్రామ పంచాయతీ కార్మికులు చేస్తున్న రెండో రోజు రిలే నిరాహారదీక్షకు శుక్రవారం సీపీఐ మద్దతు తెలిపి, సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా సీపీఐ మండల కార్యదర్శి జాగర్లమూడి రంజిత్ కుమార్ మాట్లాడుతూ గ్రామ పంచాయతీ కార్మికులను పర్మినెంట్ చేసి, కనీస వేతనం 19000 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. జీవో నెంబర్ 51 ని రద్దు చేసి శ్రమ దోపిడీని నివారించాలని కోరారు. న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. సమస్యలు పరిష్కారం అయ్యే వరకు పోరాటం కొనసాగించాలని, కార్మికుల పోరాటానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు.. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు అమరనేని వీరభద్రం, నాయకులు నర్సింహారావు, శ్రీను తదితరులు పాల్గొన్నారు. ఈ కార్మికుల సమ్మెకు మండల సర్పంచ్ సర్పంచుల సంఘం అధ్యక్షుడు భూక్య శివ సంఘీభావం తెలిపారు.





## రోడ్డుకు అడ్డంగా ఉన్న స్తంభాన్ని జరపాలని సర్పంచ్‌కి వినతి

**తల్లాడ జూలై 07 (విజయం న్యూస్)**

ఖమ్మం జిల్లా తల్లాడ మండలంలోని అన్నారుగూడెం గ్రామంలో ఎన్ఎస్పి కాలువ బ్రిడ్జి పక్కన ఉన్న స్తంభాన్ని పక్కకు జరపాలని గ్రామ సర్పంచ్ మారెళ్ళ మమతకు స్థానిక రిపోర్టర్ గొల్ల ప్రశాంత్ వినతిపత్రం అందించారు రోడ్డుకు మధ్యలో స్తంభం ఉండటంవల్ల వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం కలుగుతుందని వినతిలో పేర్కొన్నారు దీంతో వాహనాలు వెళ్లాలంటే ప్రజల అవస్థలు పడుతున్నారని తక్షణమే స్తంభాన్ని పక్కకు జరిపి ఏర్పాటు చేయాలని కోరారు దీనికి స్పందించిన సర్పంచ్ మారెళ్ళ మమత, గ్రామ అభివృద్ధి కమిటీ చైర్మన్ మారెళ్ళ మల్లికార్జున్ రావు దంపతులు ఈ విషయాన్ని విద్యుత్ శాఖ అధికారులకు తెలియజేసి జరిపేందుకు సహకరిస్తామని హామీ ఇచ్చారు.

## రిలే నిరాహార దీక్షలు చేపట్టిన గ్రామపంచాయతీ కార్మికులు

**బూర్గంపహాడ్, జూలై 07(విజయం న్యూస్)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపహాడ్ మండలం సారపాక గ్రామపంచాయతీ కార్మికుల సమ్మె రెండో రోజు సారపాక మెయిన్ సెంటర్లో రిలే నిరాహార దీక్షలు చేపట్టారు దీక్షలకు మద్దతుగా తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బత్తుల వెంకటేశ్వర్లు కార్మికులకు పూలదండలు వేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం గ్రామపంచాయతీ కార్మికుల్ని వెట్టి చాకిరీ చేపిస్తున్నారని, కనీసం వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని చట్టాలు చెబుతున్నాయి కానీ ప్రభుత్వాలు అమలు చేయట్లేదని అందుకు ఈ సమ్మె చేపట్టడం జరిగిందని, గతంలో అనేకసార్లు సమ్మెలు చేసిన ప్రభుత్వం ఎటువంటి చలనం లేకుండా పోయింది ఈసారి ప్రభుత్వం స్పష్టమైన హామీ ఇచ్చేంతవరకు సమ్మె విరమించేది లేదని అన్నారు కార్మికులకు ఎల్లప్పుడూ అండగా ఉంటామని వ్యవసాయ కార్మిక సంఘం ఉంటుందని గతంలో కూడా కార్మికుల పక్షాన నిలబడ్డామని అదే రకంగా వారి యొక్క సమస్య పరిష్కారం అయ్యేంతవరకు ముందుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు పేరాల శ్రీను, పంచాయతీ కార్మికులు యాకోబు, చారి, సతీష్, రోశమ్మ, వెంకటమ్మ, రాధ, ధమంతి, సునీత, పద్మ, సరూప, రాణి, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.





## సెల్ ఫోన్ పోగొట్టుకున్న వ్యక్తికి సెల్ ఫోన్ అందజేత

**ఏన్కూరు. జూలై 7 (విజయం న్యూస్)**

సెల్ ఫోన్ పోగొట్టుకున్న వ్యక్తికి తిరిగి సెల్ ఫోన్ ను అందజేసిన పోలీసుల ఉదంతమిది. ఏన్కూరు పట్టణానికి చెందిన బింగి నరసింహారావు అను వ్యక్తి మే 26న రూ.25 వేల విలువైన వివో సెల్ ఫోన్‌ను ఏన్కూరు ప్రధాన సెంటర్‌లో పోగొట్టుకున్నాడు. అట్టి సెల్ ఫోన్‌ను సిఇఐ ఆర్ పోర్టల్ ద్వారా ఎస్సై బాదావత్ రవి సైబర్ ల్యాబ్ సహకారంతో ఛేదించి శుక్రవారం బాధితుడికి సెల్ ఫోనును అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్స్ రమేష్, అంగోతు శ్రీను, శంకర్ నాయక్ పాల్గొన్నారు.

# రైతుల వెంటే నేను..



- పార్లమెంట్‌లో కొత్త రైల్వే లైన్ పై మాట్లాడతా!
- ఖమ్మం జిల్లా బయట నుంచి లైన్ వేసుకోండి!
- రైల్వే మంత్రి దృష్టికి రైల్వే లైన్ సమస్య
- జిల్లా రైతులకు, ప్రజలకు నష్టం జరిగితే సహించను
- ఇప్పటికే జాతీయ రహదారులుతో విలువైన భూములు కోల్పోయారు
- మళ్లీ ఇప్పుడు నష్టపోవడానికి సిద్ధంగా లేరు
- బీఆర్ఎస్ లోక్ సభా పక్ష నాయకులు, ఖమ్మం ఎంపీ నామ నాగేశ్వరరావు స్పష్టీకరణ



న్యూఢిల్లీ / ఖమ్మం జూలై 07 (విజయం న్యూస్):

ఖమ్మం జిల్లా ప్రజలకు, రైతులకు ఎంతో నష్టదాయకంగా పరిణమించిన డోర్నకల్ – మిర్యాలగూడ నూతన రైల్వే లైన్ ను ఎట్టి పరిస్థితుల్లోను ఖమ్మం జిల్లాలో అనుమతించే ప్రసక్తేలేదని బీఆర్ఎస్ లోక్ సభా పక్ష నాయకులు, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు శుక్రవారం ఒక ప్రకటనలో స్పష్టం చేశారు. ఖమ్మం జిల్లాకు ఎటువంటి ఉపయోగం లేని ఈ రైల్వే లైన్ ను జిల్లాతో సంబంధం లేకుండా బయట నుంచి తీసుకెళితే తమకు ఎటువంటి అభ్యంతరం లేదని ఇప్పటికే సంబంధిత ఉన్నతాధికారులకు స్పష్టం చేయడం జరిగిందని నామ పేర్కొన్నారు. ఈ కొత్త రైల్వే లైన్ వల్ల ఖమ్మం జిల్లాకు చెందిన రైతాంగం, ప్రజలకు తీవ్ర నష్టం వాటిల్లే ప్రమాదం పొంచి ఉన్నందున ఎట్టి పరిస్థితుల్లోను ఈ నూతన రైల్వే మార్గాన్ని జిల్లాలో అనుమతించే ప్రసక్తే లేదని ఖరా ఖండిగా మరోసారి చెప్పారు. ఈనెలలో ప్రారంభమయ్యే పార్లమెంట్ వర్షాకాల సమావేశాల్లో డోర్నకల్ – మిర్యాలగూడ రైల్వే లైన్ గురించి ప్రధానంగా ప్రస్తావిస్తానని నామ ఖమ్మం జిల్లాకు చెందిన అన్నదాతలకు, ప్రజలకు అభయం, భరోసా ఇచ్చారు. జిల్లా ప్రజలకు ముఖ్యంగా తన పార్లమెంట్ పరిధిలోని ఏ ఒక్క రైతుకు కానీ, ప్రజలకు కానీ ఈ కొత్త రైలు మార్గం వల్ల నష్టం జరిగితే సహించేది లేదన్నారు. ఖచ్చితంగా అడ్డుకుని తీరుతానన్నారు. ఇప్పటికే జాతీయ రహదారులు,ఇతర వాటి వల్ల రైతులు తమ విలువైన భూములను కోల్పోయి, నష్టపోయారని, మళ్లీ ఇప్పుడు ఈ కొత్త రైలు మార్గం వల్ల అరకొరగా ఉన్న కొద్దిపాటి విలువైన భూములను కోల్పోవడానికి సిద్ధంగా లేరని చెప్పారు. రైలు మార్గం ప్రతిపాదించిన ఏరియాల్లోని భూములు ఎంతో విలువైనవని, రియల్ ఎస్టేట్ వెంచర్లు, పేదల ఇండ్లు భూముల్లో ఉన్నాయని తెలిపారు. ఈ నూతన రైలు మార్గం వల్ల ఖమ్మం జిల్లాకు చెందిన రైతాంగానికి జరుగుతున్న నష్టం వివరాలతో పాటు ఇతర అన్ని అంశాలను పార్లమెంట్ సాక్షిగా కేంద్రం దృష్టికి తీసుకెళతానని నామ తెలిపారు. పార్లమెంట్లో ఈ అంశాన్ని లేవనెత్తడంతో పాటు సంబందిత కేంద్ర రైల్వే మంత్రిపై ఒత్తిడి తీసుకువస్తున్నట్లు చెప్పారు. తాను మొదటి నుంచి కూడా జిల్లాలో ఈ రైలు మార్గానికి వ్యతిరేకమని చెప్పారు. ఇటీవల జరిగిన దిశ కమిటీ సమావేశంలో కూడా ఈ విషయమై సంబంధింత అధికారులను పిలిపించి, మాట్లాడడం జరిగిందని, ఖమ్మం జిల్లాతో సంబంధం లేకుండా బయట నుంచి ఈ నూతన రైలు మార్గాన్ని నిర్మించుకోవచ్చని తాను ఆ సమావేశంలో రైల్వే అధికారులకు స్పష్టం చేయడం జరిగిందని తెలిపారు. ఇప్పటికే పలుమార్లు రైల్వే మంత్రితోను, సంబంధిత రైల్వే ఉన్నతాధికారులతోను ఈ విషయమై చర్చించడం జరిగిందని నామ చెప్పారు. ఖమ్మం జిల్లా ప్రజలకు ఎటువంటి ఉపయోగం లేని ఈ కొత్త రైల్వే లైన్ తమకు అవసరం లేదని తాను ఖరా ఖండిగా రైల్వే మంత్రికి మళ్లీ స్పష్టం చేస్తానని అన్నారు. ఈ విషయంలో రైతులు, ప్రజలు చేసే ఎటువంటి అందోళనకైనా తన సంపూర్ణ మద్దతు ఉంటుందని, వారికి అండగా ఉంటానని ప్రజల అభీష్టమే తన అభిమతమని నామ నాగేశ్వరరావు వెల్లడించారు.



## నేలకొండపల్లి ఆసుపత్రిని అకస్మీకంగా సందర్శించిన రాయల

**ఆసుపత్రి వివరాలను అడిగి తెలుసుకున్న కాంగ్రెస్ నేత**

**(నేలకొండపల్లి-విజయంన్యూస్)**

పాలేరు నియోజకవర్గం నేలకొండపల్లి సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని (ప్రభుత్వా సుపత్రిని) టీపిసిసి సభ్యులు రాయల నాగేశ్వరరావు అకస్మీకంగా సందర్శించారు. హాస్పిటల్ లో సిబ్బందిని వివరాలు అడిగి తెలుసుకున్నారు. వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వైద్యులు ఎంతమంది అవసరం ఉంది, ఎంత మంది ఉన్నారు, ఎంత మంది సిబ్బంది అవసరం, ఎంత మంది పనిచేస్తున్నారనే వివరాలను డాక్టర్ ను అడిగి తెలుసుకున్నారు. అనంతరం సూపరింటెండెంట్ తో ఫోన్‌లో మాట్లాడారు. ఆసుపత్రిలో డాక్టర్లు లేక పోవడం విచారకరం,ప్రజారోగ్యాన్ని పాలకులు పట్టించుకోక పోవటం బాధాకరం, నేలకొండపల్లి ఆసుపత్రిలో డాక్టర్లను నియమించకపోతే ప్రత్యక్ష ఆందోళన చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పాలేరు నియోజకవర్గ సేవాదళ్ కన్వీనర్ బచ్చలకూరి నాగరాజు,పాలేరు నియోజకవర్గ బీసీ సెల్ నాయకులు జెర్రిపోతుల సత్యనారాయణ, యువజన కాంగ్రెస్ పాలేరు నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి అంజని, నేలకొండపల్లి మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు రేగురి వాసవి కోరట్లగూడెం ఎంపీటీసీ, నేలకొండపల్లి ఎంపీటీసీ దోసపాటి కల్పన, నేలకొండపల్లి మాజీ ఉపా సర్పంచ్ కాందిమల్ల హరిబాబు,పాలేరు నియోజకవర్గ మాజీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు దేవరా శెట్టి రాము, రాయపూడి నారాయణరావు, దోసపాటి చంద్రశేఖర్, పాలేరు నియోజక వర్గ సోషల్ మీడియా కోకో ఆర్డినేటర్ పగిడికత్తుల సుదర్శన్,కుమ్మరికుంట్ల కోటేశ్వరరావు, బోయినపల్లి శ్రీను, చీదు ములు జానరెడ్డి, సోడేపొంగు వెంకన్న, సోమనబోయిన వెంకన్న, చట్టు శ్రీను పగి డికత్తుల సాలయ్య, భూక్యా రవి, పాకనాటి కన్నారెడ్డి, యంద్రతి ఋషుకేషి,పాలగుడు అప్పారావు, తుళ్లూరి కోటయ్య, లింగం శ్రీను, కాసాని లింగయ్య, కాసాని సత్యనా రాయణ, మామిడి సుభద్ర, యల్లా పుల్లయ్య, చింతామళ్ళ మట్టయ్య,తోల్లా బుచ్చళ్ళు, యాకుబ్ మియా దేశబోయిన నాగేశ్వరావు, ఎన్ఎస్ యూఐ జిల్లా ఉపాధ్యక్షులు గుగోలోతు మోహన్,యూత్ కాంగ్రెస్ సోషల్ మీడియా పాలేరు నియోజకవర్గ కోర్డినేటర్ పిడమర్తి రాజేష్,తిరుమలయపాలెం మండల యువజన కాంగ్రెస్ నాయకులు బత్తుల రమేష్, కూసుమంచి మండల యువజన కాంగ్రెస్ నాయకుడు రాయబారం రాజశేఖర్, నేలకొండపల్లి మండల యువజన కాంగ్రెస్ నాయకులు యడవల్లి నాగరాజు తదితరులు హాజరైయ్యారు.

# కురిసిన చిరుజల్లు..మురిసిన రైతన్న

**మొదటి పేజీ తరువాయి..**



చాలా రోజుల తరువాత నేలమ్మతల్లి గర్భం తడిసే వర్షం పడింది. రైతుల ముఖాల్లో ఆనందం వెల్లువిరిచింది. భూమి పదును అందే వర్షం రావడంతో రైతన్నలు వ్యవసాయ పనుల్లో నిమగ్నమైయ్యారు. వ్యవసాయ కూలీలు బిజిగా మారిపోయారు.. తెల్లవారిందే మొదలుకుని వ్యవసాయ పనులకు వెళ్తున్నారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా మంచి వర్షం కురవడంతో రైతులు పంటలు సాగుచేసే పనిలో నిమగ్నమైయ్యారు. పత్తి విత్తనాలు విత్తే పనిలో పడ్డారు. కానీ ఒక్క వర్షానికే సంబుర పడిన రైతన్న గుండెల్లో భయం మాత్రం పోవడం లేదు.. వర్షాలు ఇలాగే వస్తాయా..? వదిలేస్తాయా అనే భయం మాత్రం రైతన్నలను వెంటాడుతోంది. వేలాధి రూపాయలు ఖర్చు చేసి విత్తనాలను విత్తుతున్న రైతన్న గుండె బరువైయ్యే పరిస్థితి కనిపిస్తోంది. సరైన సమయంలో వర్షాలు రాకపోతే రైతన్నలు నష్టపోయే అవకాశం ఉంది.

**కార్తెలు గడిచిపోతున్న**

ప్రతి ఏడాది మృగశిర కార్తే ప్రారంభంలోనే వర్షాలు పడాల్సి ఉంది.. గతేడాది కూడా మృగ శిరకార్త ప్రారంభ రోజునే భారీ వర్షం పడింది.. ఆ రోజు నుంచి ఏడాది మొత్తం జోరు వర్షాలు కురిశాయి.. మృగశిర కార్తే సమయంలో వర్షాలు వస్తే ఆ సంవత్సరం జోరు వర్షాలు కురిసి కాలం అవుతుందని రైతులు భావిస్తారు.. కానీ ఈ ఏడాది జులై నెల వచ్చినప్పటి వర్షాలు పడటం లేదు. మే నెలలో మొదటి వర్షాలు కురవాల్సి ఉండగా జులై నెల వచ్చిన సరైన వర్షంపడలేదు.. భూమి తడిపే వర్షం తప్ప వరదలు పారే వర్షం రాలేదు.. దీంతో రైతులు మొదటి వర్షానికే పత్తి విత్తనాలను విత్తుతున్నారు. అయితే చిరు జల్లులకే విత్తనాలను విత్తకూడాదని, కొద్ది రోజుల పాటు వేచి చూడాలని వ్యవసాయశాఖాధికారులు రైతులకు సలహాలిస్తున్నారు. ఎండకాలం ఎండల తీవ్రత దాటికి భూమి మొత్తం వేడి వాతావరణంలో ఉందని, ఈ చిరుజల్లులకు భూమిలో దాగిన వేడి మొత్తం బయటకు వస్తుందని, ఈ సమయంలో విత్తనాలు విత్తడం వల్ల ఆ విత్తనాలు మాడిపోతాయని, అందుకే రైతులు రెండు మూడు వర్షాలు కురిసే వరకు వేచి చూడాలని కోరుతున్నారు. కానీ రైతులు మాత్రం వారి పనిలో నిమగ్నమైయ్యారు.



## పాలేరు నియోజకవర్గంలో కొనసాగుతున్న

# పంచాయతీ కార్మికుల సమ్మె

### కారోబార్, బిల్ కలెక్టర్లను పంచాయతీ సహాయ కార్యదర్శిగా నియమించాలని డిమాండ్ చేసిన వక్తలు

### సంఘీభావం తెలిపిన కాంగ్రెస్, బీఎస్పీ, ప్రజా,కార్మిక సంఘాల నాయకులు

(కూసుమంచి, నేలకొండపల్లి-విజయం న్యూస్)

తమ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ రాష్ట్రవ్యాప్త పిలుపులో భాగంగా పంచాయతీ వర్కర్స్ కొనసాగిస్తున్న సమ్మె రెండవ రోజు విజయవంతమైంది. పాలేరు నియోజకవర్గంలోని కూసుమంచి, నేలకొండపల్లి, ఖమ్మం రూరల్, తిరుమలాయపాలెం మండలంలో పంచాయతీ కార్మికులు సమ్మె చేస్తూ మండల పరిషత్ కార్యాలయాల వద్ద దీక్షలు చేశారు. శుక్రవారం జరిగిన సమ్మెకు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, ఏఐఎఫ్టీయు, తెలంగాణ ప్రగతిశీల గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర నాయకులు సంఘీభావం తెలిపారు. ఖమ్మం జిల్లా కూసుమంచి మండల అధ్యక్షుడు కొమ్ము అశోక్ అధ్యక్షన జరిగిన సభలో సంఘం రాష్ట్ర నాయకులు ఐ వెంకన్న, కాంగ్రెస్ నాయకురాలు మాదవిరెడ్డి, బీఎస్పీ నాయకులు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా గ్రామపంచాయతీ సిబ్బంది అందరిని పర్మినెంట్ చేసి వేతనాలు పెంచాలి, కారోబార్, బిల్ కలెక్టర్లను పంచాయతీ సహకార్యదర్శులుగా నియమించాలని, డిమాండ్ చేస్తూ జులై 6 నుండి రాష్ట్రవ్యాప్తంగా సమ్మె చేయడం జరుగుతున్నది. ఈ సమ్మెకు మద్దతు, సంఘీభావం తెలియపరుస్తూ, సిపిఎంఎల్



న్యూడెమోక్రసీ పాలేరు డివిజన్ కార్యదర్శి బజ్జూరి వెంకట్రామిరెడ్డి, ఇఫ్ట్. జిల్లా నాయకులు కే మధు, గోపి రవి, అఖిల భారత రైతు కూలీ సంఘ మండల కార్యదర్శి చెరుకుపల్లి వీరయ్య, బీఎస్పీ ఖమ్మం జిల్లా నాయకులు అల్లిక వెంకటేశ్వర్లు, చెరుకుపల్లి నాగేశ్వరరావు, ఉపేంద్ర సాహూ, పీసీ. వీరస్వామి. ఏఐటీయుసీ జేఏసీ ఖమ్మం జిల్లా కన్వీనర్ మల్లయ్య, సీఐటీఐ గ్రామపంచాయతీ కార్మిక సంఘం జిల్లా నాయకులు నాగేశ్వరరావు, కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర మహిళా సంఘాల నాయకురాలు రామ సహాయం మాధవ రెడ్డి, ప్రజాపంథానాయకులు సివై పుల్లయ్య, రైతు నాయకులు మారుతి, మల్లయ్య, ఇఫ్ట్ నాయకులు రాందాస్ హాజరై ఈ క్రింది విధంగా మాట్లాడటం జరిగినది. ఈ సమ్మెలో గ్రామపంచాయతీ తెలంగాణ ప్రజల గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ నాయకులు కూసుమంచి మండల అధ్యక్షులు కొమ్ము అశోక్, అధ్యక్షులు కొరట్ల గణేష్, కూసుమంచి మండల ప్రధాన కార్యదర్శి జంగిలి, వెంకట్ నారాయణ, మలగాటి ప్రవీణ్, భూక్యా రమేష్, కలకొండ గాంధీ, ఆరే శ్రీనివాస్, పిట్టల వీరయ్య, ఆసాల వీరబాబు, కనుక అది మూర్తి, శీలం రమేష్, గోపి నల్లగట్టు ఉపేందర్, గోపి బిక్షం, సైదులు, వెంకటేశ్వర్లు, కిన్నెర కమలమ్మ, కందుల మంగమ్మ, దాట్ల ఎల్లమ్మ, పిట్టల మహాలక్ష్మి, దుంపల శాంతమ్మ, రెంటాల అశోక్, మడికంటి నాగన్న, షర్టు ఎల్లయ్య, గుగులోతు శ్రీకాంత్, పులిపాటి నాగేశ్వరరావు, కానుగులో ఉప్పయ్య గణపారపు సత్యనారాయణ తుడుం రమేష్ 41 గ్రామపంచాయతీ నుండి కార్మికులు పాల్గొన్నారు.

**పంచాయతీ కార్మికుల సమ్మెకు మద్దతు తెలిపిన బీఎస్పీ నాయకులు**

కూసుమంచి మండలం ఎంపీడీవో కార్యాలయం ముందు గ్రామపంచాయతీ కార్మికులు చేస్తున్న సమ్మెకు బహుజన్ సమాజ్ పార్టీ సంఘీభావం ప్రకటించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బహుజన్ సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షులు ఉపేంద్ర సాహు, జిల్లా ఉపాధ్యక్షుడు చెరుకుపల్లి నాగేశ్వరరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి మిర్యాల నాగరాజు, జిల్లా మహిళా కన్వీనర్ ఉప్పల మంజుల, జిల్లా కార్యదర్శి బి.ఉపేందర్, పాలేరు నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి బచ్చలకూరి శ్రీకాంత్ స్వేరో, కూసుమంచి అధ్యక్షులు దుంపల సాయిచరణ్ తదితరులు పాల్గొన్నారు

## సంఘీభావం తెలిపిన రాయల

పాలేరు నియోజకవర్గం నేలకొండపల్లి మండల కేంద్రంలో గ్రామపంచాయతీ మల్టీపర్పస్ వర్కర్స్ చేస్తున్న సమ్మెకు టీపీసీసీ సభ్యులు రాయల నాగేశ్వరరావు సంఘీభావం తెలియజేశారు..అనంతరం వారు మాట్లాడుతూ పంచాయతీ కార్మికుల సమ్మెకు అండగా కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని, కార్మికులపై ప్రభుత్వ మొండివైఖరి విడనాడాలని డిమాండ్ చేస్తున్నాం, కార్మికుల డిమాండ్లు



చేపట్టకపోతే సమ్మెను ఉధృతంచేస్తాం.రాష్ట్రవ్యాప్తంగా తలపెట్టిన పంచాయతీ కార్మికుల సమ్మెకు-వారు ప్రతిపాదిస్తున్న న్యాయపరమైన డిమాండ్లకు సంపూర్ణమద్దతు తెలియజేస్తూ,వారికి అండగా ఉంటామని...అవసరమైతే కాంగ్రెస్ పార్టీ తరపున పారిశుద్ధ్య కార్మికుల సమస్యలను తమ భుజాలపై వేసుకొని రాబోయేరోజుల్లో ఉద్యమం ఉధృతం చేస్తామని,రాబోయే కాంగ్రెస్ ప్రభుత్వంలో మీ న్యాయపరమైన డిమాండ్లను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

# జెర్రిపోతుల అంజని సేవలు అద్భుతం



**అంజనిని సన్మానించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు**

**ముఖ్య అతిథిగా పాల్గొన్న టీపిసిసి సభ్యులు రాయల**

(నేలకొండపల్లి-విజయం న్యూస్)

తెలంగాణ రాష్ట్ర సిఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్క చేపట్టిన పీపుల్స్ మార్చ్ పాదయాత్ర ఆదిలాబాద్ జిల్లా పిప్పిరి గ్రామం నుంచి ప్రారంభమై ఖమ్మంలో ముగింపు సభ వరకు భట్టి విక్రమార్క కలిసి 1360 కిలో మీటర్ల పాదయాత్రలో పాల్గొన్న సందర్భంగా ఖమ్మం జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జెర్రిపోతుల అంజని నేలకొండపల్లి మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నేలకొండపల్లి మండల యువజన కాంగ్రెస్ నాయకులు యడవల్లి నాగరాజు అధ్వర్యంలో ఘనంగా సన్మానించారు..ఈ కార్యక్రమంలో టీపిసిసి సభ్యులు రాయల నాగేశ్వరరావు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ... రాహుల్ గాంధీ కన్యాకుమారి నుంచి కాశ్మీర్ వరకు చేసిన భారత్ జోడో యాత్రలో పాటు ఆదిలాబాద్ నుంచి ఖమ్మం వరకు భట్టి విక్రమార్క గారు చేసిన పాదయాత్రలో జెర్రిపోతుల అంజని పాల్గొనడం చాలా గర్వకారణం, ఇలాంటి వ్యక్తిని ఇంకా గొప్పగా సన్మానించింది వారి, ఇలాంటి సన్మానాలు చేయడం యువతకు స్ఫూర్తి నివ్వడం కోసమేనని, భట్టి గారి పాదయాత్రలో అన్ని వర్గాల ప్రజలు వాళ్ళ బాధలు చెప్పుకోని కేసీఆర్‌ను ఇంటికి పంపి ంచాలని అ న్నారు. ఈ కార్యక్రమంలో పాలేరు నియోజకవర్గ సేవాదళ్ కన్వీనర్ బచ్చలకూరి నాగరాజు, పాలేరు నియోజకవర్గ బీసీ సెల్ నాయకులు జెర్రిపోతుల సత్యనారాయణ, నేలకొండపల్లి మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు రేగురి వాసవి కోరట్లగూడెం ఎంపీటీసీ, నేలకొండపల్లి ఎంపీటీసీ దోసపాటి కల్పన, నేలకొండపల్లి మాజీ ఉపా సర్పంచ్ కాందిమల్ల హరిబాబు,పాలేరు నియోజకవర్గ మాజీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు దేవరాశెట్టి రాము, రాయపూడి నారాయణరావు,దోసపాటి చంద్రశేఖర్, పాలేరు నియోజక



వర్గ సోషల్ మీడియా కోకో ఆర్డినేటర్ పగిడికత్తుల సుదర్శన్, కుమ్మరికుంట కోటేశ్వర రావు, బోయినపల్లి శ్రీను, చీదుములు జానరెడ్డి, సోడేపొ ంగు వెంకన్న, సోమన బోయిన వెంకన్న, చట్టు శ్రీను పగిడికత్తుల సాలయ్య, భూక్యా రవి, పాకనాటి కన్నారెడ్డి, యంద్రతి ఋషకేషి,పాలగుడు అప్పారావు, తుళ్లూరి కోటయ్య, లింగం శ్రీను, కాసాని లింగయ్య, కాసాని సత్యనారాయణ, మామిడి సుభద్ర, యల్లా పుల్లయ్య, చింతామళ్ళ మట్టయ్య,తోల్లా బుచ్చళ్ళు, యాకుబ్ మియా దేశబోయిన నాగేశ్వరావు, ఎన్ఎస్ యూఐ జిల్లా ఉపాధ్య క్షులు గుగోలోతు మోహన్,యూత్ కాంగ్రెస్ సోషల్ మీడి యా పాలేరు నియోజకవర్గ కోర్డినేటర్ పిడమర్తి రాజేష్, తిరుమలయపాలెం మండల యువజన కాంగ్రెస్ నాయ కులు బత్తుల రమేష్, కూసుమంచి మండల యువజన కాంగ్రెస్ నాయకుడు రాయబారం రాజశేఖర్, నేలకొండ పల్లి మండల యువజన కాంగ్రెస్ నాయకులు యడవల్లి నాగరాజు, బానోత్ నరేష్, గట్టిగండ్ల విజయ్, లంజపల్లి వీరబాబు, మద్ది వీరారెడ్డి,గార్ల సందీప్, చల్లగుండ్ల భద్రి, ఆనంతు నాగేంద్రబాబు, రాచకొండ అయ్యప్ప, దేశాబో యిన రామకృష్ణ, కాసాని వెంకటేష్, లోడిగా సాయి, బొమ్మ గాని రాంబాబు, దేవరాశెట్టి మురళి, బొమ్మగాని మధు తోట ధనుష్, సింగ్ సంపత్, సోమనబోయిన సాయినవీన్, ఖమ్మం భరత్, అనంత్ మనోజ్,తాత అఖిల్, సింగ్ సంపత్, హేమంత్ తదితరులు పాల్గొన్నారు..

## నిరుపేదలకు, విద్యార్థులకు సరుకులు పంపిణి చేసిన పల్లా

(ఖమ్మం ప్రతినిధి-విజయం న్యూస్)

ఖమ్మం నగరంలో ఆకాశనంటిన ధరలను దృష్టిలో పెట్టుకొని, నిరుపేద, బడుగు బలహీనవర్గాలకు తోడ్పాటు అందిస్తూ పల్లా కిరణ్ అధ్వర్యంలో సుమారు 150 కుటుంబాలకు నిత్యవసర సరుకులు, కూరగాయలు పంపిణీ చేయటం జరిగింది (టమాటా, కందిపప్పు, నూనె ప్యాకిట్, ఉల్లిగడ్డ, పచ్చిమిర్చి, ఆలుగడ్డలు మరియు తదితర వస్తువులు) దీనితో పాటు ఆర్థిక స్తోమతలేక చదువుకుంటున్న పిల్లలకు పుస్తకాలు పంపిణీ చేయుట జరిగింది. ఈ కార్యక్రమంలో పల్లా కిరణ్ మాట్లాడుతు, గత 17 సంవత్సరాలుగా నిరుపేద బడుగు బలహీన వర్గాలకు నిత్యం అందుబాటులో ఉంటూ, వారికి అన్ని రకాల సేవలతో తోడ్పాటు అందిస్తూ, ప్రజలలో ఉండటం జరుగుతుంది. నాన్నగారు పల్లా జాన్ రాములు అడుగుజాడల్లో నడుస్తూ, నా వంతు ప్రజలకు సేవ చేస్తున్నందుకు ఎంతగానో సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ సేవల్ని అందుకున్న ప్రజలు పల్లా కిరణ్ కుమార్ ని నిండు మనసుతో ఆశీర్వదించారు. ఈ కార్యక్రమం ఎస్పీ ఆఫీస్ రోడ్ నందు పల్లా కిరణ్ నివాసం వద్ద జరిగింది.

